ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY సోమవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 27.3 : కనిష్ఠం 23.2

ఆదిలాబాద్ జిల్లా వార్తలు

5 మంగళవారం 6 ఆగస్టు 2024

'కోర్టు భవన నిర్మాణానికి సహకరించండి'

బోథ్, ఆగస్టు 5 : బోథ్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.శంకర్ హైదరాబాద్‌లో న్యాయశాఖ సెక్రెటరీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన లా సెక్రెటరీ తిరుపతిని సన్మానించారు. నూతనంగా నిర్మిస్తున్న కోర్టు భవనానికి అన్ని విధాలుగా సహకరించాలని కోరినట్లు ఏజీపీ తెలిపారు. అంతేగాక వారం రోజుల్లో కోర్టు భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఉంటుందని వివరించారు.



• పత్తి పంటలో పిచికారి చేస్తున్న రైతులు

నిషేధం ఎక్కడ?

- జిల్లాలో విచ్చలవిడిగా కలుపు నివారణ మందుల విక్రయాలు
- నిషేధించినా.. గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న దందా
- కూలీల కొరతతో పెరిగిపోతున్న రౌండప్ మందుల వాడకం
- చోద్యం చూస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

ఆదిలాబాద్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురు వర్షాలకు పంటలను కలుపు మొక్కలు కప్పేస్తున్నాయి. పంటల ఎదుగుదల నిలిచిపోవడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. దీంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో రైతులు ప్రమాదకర రసాయన మందులను (రౌండప్) వాడుతూ కలుపు నివారణ చర్యలు చేపడుతున్నారు. ముప్పని తెలిసినా- తప్పడం లేదని చెబుతున్నారు. ముఖ్యంగా వానాకాల సీజన్‌లో పత్తి, సోయా, కంది, ఇతర వర్షాధార పంటలను ఎక్కువగా సాగు చేస్తున్నారు. ఈ యేడు జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 5లక్షల 72వేల ఎకరాలలో వివిధ రకాల పంటలను సాగు చేస్తున్నట్లు వ్యవసాయ శాఖాధికారులు అంచనా వేశారు. అయితే కూలీల కొరత పెరిగి పోవడంతో సులువుగా పంటలలో కలుపు మొక్కలను నివారించేందుకు రైతులు ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగానే నిషేధిత గడ్డి మందులను వాడుతూ ప్రమాదకర పరిస్థితుల్లో పంటలను సాగు చేస్తున్నారు. కానీ అత్యంత ప్రమాదకరమైన గ్లైపోసెట్ రసాయనాలతో జీవ వర్గంతో పాటు పర్యావరణానికి ప్రమాదం పొంచి ఉన్న కట్టడి చేయడంలో వ్యవసాయ శాఖ అధికారులు విఫలమవుతునే ఉన్నారు. పంటల సాగులో మితిమీరిన రసాయన మందుల వాడకం, గడ్డి మందుల నిషేధంపై రైతుల్లో అవగాహన కల్పించాల్సి ఉన్నా.. ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. నిషేధిత మందుల వాడకం విచ్చలవిడిగా పెరిగిపోతున్నా.. కట్టడి చర్యలు చేపట్టడంలో అధికారులు విఫలమవుతున్నారనే ఆరోపణలు లేక పోలేదు.

రౌండప్‌కు భారీ డిమాండ్..

జిల్లాలో ఏటా నిషేధిత రౌండప్ మందులకు భారీ డిమాండ్ ఏర్పడుతోంది. దీంతో రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుంటున్న వ్యాపారులు గుట్టుచప్పుడుకాకుండా నిషేధిత మందులను విక్రయిస్తూ దండుకుంటున్నారు. ముసురు వర్షాలకు కూలీలతో కలుపు నివారణ చేపట్టడం కష్టసాధ్యం కావడంతో రౌండప్ మందుల వైపే రైతులు మొగ్గుచూపుతున్నారు. మహారాష్ట్ర సరిహద్దుల్లోని తలమడుగు, బోథ్, తాంసి, బీంపూర్, జైనథ్, బేల మండలాల్లో జోరుగా రౌండప్ మందుల వాడకం ఎక్కువగా కనిపిస్తుంది. ప్రమాదకరమైన రౌండప్ మందుల వాడకాన్ని కట్టడి చేయకుంటే భవిష్యత్తులో విపరీతమైన పరిణామాలు ఉంటాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్లైపోసెట్ రసాయన మందులను నిషేదిస్తూ గత నాలుగేళ్ల క్రితం నిర్ణయించాయి. అయిన జిల్లాలో అడ్డగోలుగా నిషేధిత రసాయన మందుల విక్రయాలు జరుగుతున్నాయి. గ్లైపోసెట్ రసాయన మందుల పేరిట వివిధ రకాల కంపెనీలు కలుపు నివారణ మందులను విక్రయిస్తున్నాయి. ముఖ్యంగా రౌండప్, ఆల్‌క్లియర్, గరుడ, గ్లిసెల్ లాంటి నకిలీ పేర్లతో విక్రయాలు జరుగుతున్నాయి. తక్కువ ఖర్చుతో ఎక్కువగా కలుపు నివారణ చేసే అవకాశం ఉండడంతో రైతులు ఈ మందుల వాడకానికి మొగ్గుచూపుతున్నారు. రౌండప్ మందులను తట్టుకునే విధంగా బీటీ -3 రకం పత్తిని ఎక్కువగా సాగు చేస్తున్నారు. ముందు చూపుతో ఇలాంటి రకం విత్తనాలనే ఎన్నుకుంటున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను పొందే అవకాశం ఉండడంతో ప్రమాదకర రసాయన మందులను పిచికారీ చేస్తూ పంటలను సాగు చేస్తున్నారు. ముఖ్యంగా పత్తి పంటలో రౌండప్‌మందుల వాడకం విచ్చలవిడిగా పెరిగి పోవడం ఆందోళన రేపుతోంది.

బ్లాక్‌మార్కెట్‌లో విక్రయాలు..

రౌండప్ మందులపై నిషేధం ఉండడంతో వ్యాపారులు బ్లాక్ మార్కెట్‌లో విక్రయాలు జరుపుతున్నారు. ఇదంతా అధికారులకు తెలిసినా అడిగేందుకు జంకుతున్నారు. అలాగే ఇష్టారాజ్యంగా ధరలు నిర్ణయిస్తూ అమ్మేసుకుంటున్నారు. మహారాష్ట్రలో లీటర్ రౌండప్ మందు రూ.600 నుంచి రూ.700ల వరకు కొనుగోలు చేసి జిల్లాలో రూ.1000 నుంచి రూ.1200లవరకు విక్రయిస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే తమవద్ద రౌండప్ మందులు లేవని రైతులను ముప్పుతిప్పలు పెడుతున్నారు. పరిచయం, నమ్మకమైన రైతులకు మాత్రమే వ్యాపారులు రౌండప్ మందులను విక్రయిస్తున్నారు. గుర్తుతెలియని రైతులకు నిషేధం ఉందని చెబుతూ తిప్పి పంపుతున్నారు. సరిహద్దు మండలాల్లోని కొందరు వ్యాపారులు మహారాష్ట్ర నుంచి రౌండప్ మందులను సరఫరా చేస్తూ రైతులకు అంటగడుతున్నారు. ప్రస్తుతం డీలర్ల వద్ద భారీగా రౌండప్ మందుల నిల్వలు ఉన్నట్లు తెలుస్తుంది. మారుమూల గ్రామాల్లో నిల్వ చేస్తూ అదును చూసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురు వర్షాలకు కలుపు మొక్కలు ఏపుగా పెరిగి పోవడంతో పంటల ఎదుగుదల నిలిచిపోతుందని రైతులు హడావిడిగా రౌండప్ మందులతో పిచికారీ చేస్తున్నారు. పత్తి పంటలో దౌర కొట్టేందుకు ఎద్దుల జతలు అందుబాటులో లేక పోవడం ఉన్న అద్దె ధరలు భారీగా పెరిగి పోవడంతో రసాయన మందుల పిచికారీ వైపే ఆసక్తి చూపుతున్నారు. దీంతో వ్యాపారులు నిషేధం పేరిట రౌండప్ మందుల కొరతను సృష్టించి అధిక ధరలకు అమ్మేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రౌండప్ మందులకు మంచి డిమాండ్ ఉండడంతో వ్యాపారులకు కలిసి వస్తోంది.



• రౌండప్ మందులను పిచికారీ చేయడంతో ఎండిపోయిన గడ్డి

రేపు జిల్లాకు డిప్యూటీ సీఎం రాక



ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ, నాయకులు

బజార్‌హత్నూర్, ఆగస్టు 05 : ఆదిలాబాద్ జిల్లాలోని బజార్‌హత్నూర్ మండలం పిప్రి గ్రామానికి ఈ నెల ఏడోతేదీన రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పర్యటన ఖరారైనట్లు బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆడెగజేందర్ తెలిపారు. గతంలో రెండుసార్లు ఆయన రాక ఖరారైనప్పటికీ వివిధ కారణాల వల్ల రద్దయింది. గతంలో ఎన్నికల సమయంలో పిప్రి గ్రామం నుంచే రాష్ట్రంలో పాదయాత్రను ప్రారంభించిన ఆయన రాష్ట్రంలో అధికారంలోకి రాగానే మళ్లీ పిప్రి గ్రామానికి వస్తా అని మండలవాసులకు మాటిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పిప్రి గ్రామానికి వచ్చేందుకు ప్రయత్నించినప్పటికీ వివిధ కారణాల వలన రెండు సార్లు పర్యటన రద్దవడంతో ఆయన రాలేక పోయారు. ఇచ్చిన మాట కోసం ఈనెల ఏడోతేదీన పిప్రి గ్రామానికి రానున్నారు. కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, ఎస్పీ గౌస్‌ఆలం, మాజి జడ్పీటీసీ మల్లెపూల నర్సయ్య, ఆత్రం సుగుణ, గోక గణేష్ రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నియోజకవర్గ సమస్యలు వివరిస్తాం..

బోథ్ : ఉపముఖ్యమంత్రి పర్యటనలో నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురానున్నట్లు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడేగజేందర్, మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ జి.రాజుయాదవ్ పేర్కొన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని కోరుతామన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

ఆదిలాబాద్‌రూరల్, ఆగస్టు 5: ప్రతినెల మూడోశనివారం స్వచ్ఛదనం- పచ్చదనం ప్రతి ఒక్కరూ నిర్వహించాలని కలెక్టర్ రాజర్షిషా సూచించారు. ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయంలో సమావేశమందిరంలో లాంఛనంగా ఆయన ప్రారంభించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత, మొక్కల సంరక్షణ, ఐదురోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలను వివరించారు. ఆదిలాబాద్ పట్టణంలో వర్షాలతో గుంత లమయంగా మారిన రోడ్డు మరమ్మతుల కోసం రూ.10లక్షల నిధులను మంజూరు చేయాలని మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్ కోరారు. కుక్కలబెడద నివారించడానికి అనిమల్ కేర్ సెంటర్ కోసం డాక్టర్‌ను కేటాయించాలని విన్న వించారు. అంతకుముందు జిల్లా కేంద్రంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయల్‌శంకర్, కలెక్టర్ రాజర్షిషా, మున్సిపల్ చైర్మన్ ప్రారంభించారు. పట్టణంలో ర్యాలీ నిర్వ హించారు. ప్రతిజ్ఞ చేశారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. అనంతరం మావల మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో డీఈవో ప్రణీత, మున్సి పల్ కమిషనర్ ఖమర్‌అహ్మద్, మావల మండల ప్రత్యేకాధికారి రాజలింగు, ఇన్‌చార్జి ఎంపీడీవో శోభన, ఏపీఓ రజని, ఏపీఎం చంద్రశేఖర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా

- కలెక్టర్ రాజర్షిషా

ఉట్నూర్ : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదానం కార్యక్రమాన్ని కలెక్టర్ రాజార్షిషా ఉట్నూర్ మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యక్తి గత పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ పచ్చదనం పెంచేందుకు కృషిచేయాలన్నారు. ఏడీఎం హెచ్‌ఓ డాక్టర్ మనోహార్, పీహెచ్‌ఓ సందీప్ కుమార్, వసంతరావు పాల్గొన్నారు.

ఆదిమ గిరిజన రైతులకు విత్తనాల పంపిణీ

ఉట్నూర్ : ప్రతిఒక్కరూ తాము రోజు తినే ఆహారంలో కూరగాయలు, ఆకుకూరలు ఉపయోగిస్తే ఆరోగ్యంగా ఉంటారని, అనారోగ్యం దరి చేరదని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజా ర్షిషా అన్నారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో ఉన్న పీఎంఆర్సీ సమావేశమందిరంలో ఐటీడీఏ ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆదిమ గిరిజనులకు ఉచితంగా కూరగాయల విత్తనాలు పంపిణీ చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శాఖాహార భోజనంలో ఉపయోగించే కూరగాయలు ఆరోగ్యాన్ని ఇస్తాయని అన్నారు. ఐటీడీఏ ద్వారా ఆదిమ గిరిజనులకు ఉచితంగా కూరగాయాల, ఆకుకూరల విత్తనాలు అందించడం బాగుందన్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా మాట్లాడుతూ 500 మంది ఆదిమ గిరిజనులకు ఈ కూరగాయల విత్తనాలు అందిస్తున్నామన్నారు. ఖాళీప్రాంతంలో ఉండే పెరటిలో, పొలంలో వీటిని సాగు చేయాలన్నారు. పీహెచ్‌ఓ సందీప్‌కుమార్ మాట్లాడుతూ ఐటీడీఏ ఆధ్వర్యం లో తోటలపెంపకంపై వివరించారు.

యువత కోసం ఉపాధి కార్యాలయం...

మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాల యంలో గిరిజన నిరుద్యోగ యువతి యువకుల కోసం గిరిజన శిక్షణ, ఉపాధి కార్యాలయంను కలెక్టర్ రాజార్షిషా, ఐటీడీఏ పీవో ఖుష్బుగుప్తాతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యాలయం ద్వారా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన నిరుద్యోగ యువతకు ప్రతి రోజు ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కృషిచేయడం జరుగుతుందన్నారు.

ఏజెన్సీ డీఎస్సీ నిర్వహించాలని ధర్నా



ఉట్నూర్ ఐటీడీఏ ముందు ధర్నా నిర్వహిస్తున్న ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ సభ్యులు

ఉట్నూర్, ఆగస్టు 5 : ప్రభుత్వం వెంటనే ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ ధర్నా చేసింది. ప్రభుత్వం ప్రకటిస్తున్న జనరల్ డీఎస్సీ వల్ల గిరిజన ప్రాంతాల నిరుద్యోగులు నష్టపోతున్నారని కమిటీ సభ్యులు ఆరోపించారు. ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటీడీఏ ముందు ధర్నా నిర్వహించారు. సోమవారం ఐటీడీఏ ముందు నిర్వహించే తలపెట్టిన ధర్నాతో శాంతి భద్రతలకు విఘాతం కలవకుండా ఉట్నూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గండికోట మొగిలి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ అధ్యక్షుడు జాదవ్‌సుమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డీఎస్సీ 2024 నోటిఫికేషన్ ప్రకటనలో ఆర్టికల్ 24 4(1) అనుసరించి ఏజెన్సీ ప్రాంతంలో వందశాతం ఉద్యోగాలను స్థానిక నిరుద్యోగులతో భర్తీ చేయాలన్నారు. ఐటీడీఏ పరిధిలో ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, ఏజెన్సీలో నిరుద్యోగుల సమస్య లు పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీఓ ఖుష్బుగుప్తాకు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి సాధన కమిటీ సమస్యలు తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్, రాథోడ్‌దినేష్ తదితరులు ఉన్నారు.

సకాలంలో సిలబస్ పూర్తిచేయండి

- డీఐఈఓ రవీందర్ కుమార్
- ప్రభుత్వ జూనియర్ కళాశాల తనిఖీ

గుడిహత్నూర్, ఆగస్టు 5 : మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను సోమవారం జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి డీఐఈఓ రవీందర్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలకు సంబంధించిన రికార్డులను, రిజిష్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలకు రెగ్యులర్‌గా వచ్చే విధంగా చూడాలన్నారు. తరగతిగదులకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. ప్రతిరోజు జరిగే బోధనను క్షుణంగా విని అర్థం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. సకాలంలో సిలబస్ పూర్తిచేయాలని, చదువుల్లో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఆయన వెంట ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డి.శ్రీనివాస్ లెక్చరర్లున్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న డీఐఈవో రవీందర్‌కుమార్

విద్యా సామర్థ్యాల పెంపుదలకు కృషిచేయాలి : డీఈవో

ఆదిలాబాద్ రూరల్ : ఉపాధ్యాయులు విద్యా సామర్థ్యాల పెంపుదలకు కృషిచేయాలని డీఈవో ప్రణీత అన్నారు. సోమవారం ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్.2లో ఆదిలాబాద్ (అర్బన్), మావల మండలాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల పాఠశాల సముదాయ సమావేశానికి డీఈవో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు శారీరక, మానసిక అభివృద్ధి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఆమె వెంట ఉపాధ్యాయులున్నారు.

'ఆదివాసీ దినోత్సవ వేడుకలను ప్రతీ గ్రామంలో నిర్వహించాలి'

ఇంద్రవెల్లి, ఆగస్టు 5 : ఈనెల 9న నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలను ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని ఆదివాసీ పెద్దలు తీర్మానం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని రాధాకృష్ణ ఆలయంలో సమావేశమై ఆదివాసీ దినోత్సవం నిర్వహణపై ఆదివాసీ పెద్దలు సంఘాల నాయకులతో చర్చించారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 9న ప్రతి గ్రామంలో ఆకుపచ్చ రంగు జెండాలను ఎగరవేసి వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. అదేవిధంగా ఆదివాసి దినోత్స వాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌కు స్వచ్ఛందంగా వెళ్ల నున్న వారు ఆదివాసీలు సయన్వయ కమిటీ ద్వారా ఐడీ కార్డు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆదివాసి పెద్దలు సిడాం భీంరావ్, మెస్రం వెంకట్‌రావ్, ఆర్క ఖమ్ము, కనక తుకారం, మెస్రం నాగ్‌నాథ్, కొట్నాక్, భారిక్ రావ్, కనక హనుమంతరావు, జగదీరావు, జుగ్నాక్, భరత్ తదిత రులున్నారు.

'వరద బాధితులకు అండగా నిలవాలి'

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు 05 : కేరళ రాష్ట్రంలోని వయనాడ్ వరద బాధి తులకు అండగా ప్రతిఒక్కరూ నిలబడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ కోరారు. వయనాడ్ వరద బాధితుల సహాయార్థం సోమవారం ఆదిలాబాద్ పట్టణంలో ఆ పార్టీ నాయకులు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా అక్కడ తిరుగుతూ బాధితుల దినావస్థను వివరిస్తూ విరాళాలను సేకరించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు లంక రఘువులు, పూసం సచిన్, మంజుల, మల్లయ్య పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట పీడీఎస్‌యూ ధర్నా

- విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు 5 : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థిసంఘం (పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో సోమవారం ఆదిలాబాద్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని సంఘం జిల్లా అధ్య క్షులు సాయికుమార్ అన్నారు. ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

మల్లన్న ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ఇచ్చోడ, ఆగస్టు, 5: ప్రముఖ పుణ్యక్షేత్రం సిరిచెల్మ మల్లికార్జున ఆలయంలో శ్రావణ మొదటి సోమవారంను పురస్కరించుకొని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోథ్ నియోజక వర్గంలోని ప్రతిఒక్కరూ ఆయూరారోగ్యాలతో ఆనందంగా ఉండేలా చూసే బాధ్యత నీదే మల్లన్న అంటూ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రావణమాసంమొదటి సోమవారం కావడంతో భక్తులు బారులు తీరారు.

'ఎస్సీ వర్గీకరణ తీర్పును పున:సమీక్షించాలి'

ఇంద్రవెల్లి, ఆగస్టు 5 : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పున:సమీక్షించాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే మనోహర్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ విరుద్ధంగా సుప్రీం కోర్టులో వెలువడిన తీర్పునకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా . బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కు అనే వజ్రాయుధంతోనే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీకి, ఎస్సీ వర్గీకరణకు వత్తాసు పలికే రాజకీయ పార్టీలకు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు ఢీల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఈ నెల 21న సంపూర్ణ మద్దతు ఉంటుందని , ఈ నెల 21న సంపూర్ణ భారత బంద్‌లో అందరూ స్వచ్ఛందంగా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల పధాన కార్యదర్శి వాగ్మార్ కామరాజ్, నాయకులు భవలే సత్యానందర్, పరత్ వాగ్ దత్త, మాస్కే రాజవర్ధన్, మోరే దిలిప్, వాగ్మారే సుద్దోధన్ పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు'

ఉట్నూర్, ఆగస్టు 5 : ఉమ్మడి జిల్లాలోని గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ఉ మ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనుల సమస్యల అర్జీలను ఆమె స్వీకరించారు. ఉట్నూర్ మండలం పాత ఉట్నూర్ గ్రామానికి చెందిన గేడం శశిరేఖ తనకి ఏదైనా ఉద్యోగం కల్పించమని, నార్నూర్ మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన చౌహాన్‌బన్నీ తనకి పై చదువుల కోరకు ల్యాప్‌టాప్ ఇప్పించమని, వాంకిడి మండలం లింగూడ గ్రామానికి చెందిన ఆత్రం రాము తనకి ఇళ్లు మంజూరు చేయించామని, మామడకి చెందిన లక్ష్మి తమ భూమికి పట్టా చేయించామని కోరారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి : జడ్పీ సీఈఓ

ఇచ్చోడ, ఆగస్టు 5 : స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ముఖ్యమని జడ్పీ సీఈఓ కాలిందిని అన్నారు. సోమవారం స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఇచ్చోడ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన కూడళ్ల వెంబడి ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆమె మాట్లాడారు. మానవ మనుగడకు మొక్కలే జీవనాధారమని పరిసరాల పరిశుభ్రతతో పాటు మొక్కలు నాటడం, నీటి సంరక్షణ తదితర అంశాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పుల్లయ్య ఎంపీడీఓ లక్ష్మణ్, గ్రామపంచాయితీ ఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్ జోషి, మాజీ సర్పంచి సునిత, మాజీ ఉపసర్పంచ్ లోక శిరిష్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బోథ్ : పర్యవరణ పరిరక్షణపై ముందు చూపు లేకపోతే భావితరాలు నష్టపోతాయని ఈ విషయాన్ని గమనించి ప్రతి ఒక్కరూ వాతావరణ పరిరక్షణ కోసం పాటుపడాలని మండల ప్రత్యేక అధికారి అయిన జిల్లా సివిల్ సప్లై అధికారి టి. కిరణ్ కుమార్ పేర్కొన్నారు. స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కౌటా(బి) గ్రామంలో అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు గ్రామంలో ప్రత్యేక ర్యాలీని విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వాతావరణ సమతుల్యతకు అడవులు అవసరమని అడవులు లేకుంటే భావి తరాల వారు.అదో గతి పాలవుతారన్నారు. గ్రామ కార్యదర్శి షకిల్ అహ్మద్, ఏఎన్ఎం చంద్రకళ, హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్ గ్రామస్థులు, మల్లెపూల గంగయ్య, కొంకటి గంగాధర్, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లతో పాటు వెలుగు సిసిలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉట్నూర్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఉట్నూర్ మండలంలోని కొత్తగూడ(జి) గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఉట్నూర్ మండలంలోని కొత్తగూడ గొండుగూడ ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం సందర్భంగా పాఠశాల విద్యార్థులతో పర్యావరణం పరిరక్షన ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, మొక్కలు నాటడం వాటిని రక్షించడం వంటి అంశాలకు సంబంధించి ఉన్న నినాదాలతో ప్లాకార్డులు తయారు చేయించి గ్రామంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. పచ్చదనం కార్యక్రమం గురించి గ్రామస్థులకు అవగాహప కల్పించారు.

బజార్‌హత్నూర్ : మండలకేంద్రంలోని రైతు వేదిక ఆద్వర్యంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి సంతోష్ మొక్కలు నాటారు. మొక్కల వల్లనే సమయానికి వర్షాలు కురుస్తున్నాయని, పంటలు పండుతున్నాయని, అందరు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని ఆయన అన్నారు.

భీంపూర్:మండలంలోని భీంపూర్, పిప్పల్ కోటి, వడ్గం తదితర గ్రామాలలో సోమవారం స్వచదనం-పచ్చదనంపై అవగహన కల్పిస్తూ ర్యాలీలు నిర్వహించారుమొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో గోపాల కృష్ణారెడ్డి, మండల వైద్యాధికారి పాల్గొన్నారు.

వన్‌టౌన్ సీఐని కలిసిన నాయకులు



సీఐను సన్మానిస్తున్న బీఆర్ఎస్ కౌన్సిలర్లు

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు 5 : ఇటీవల వన్‌టౌన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన సునీల్‌కుమార్‌ను సనాతన హిందూ ఉత్సవ సమితి నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువాతో సన్మానించారు. సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్ ఖత్రి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సమితి చేపట్టే కార్యక్రమాల గురించి ఇన్‌స్పెక్టర్‌కు వివరించారు. ప్రధాన కార్యదర్శి గెడం మాధవ్, ఉపాధ్యక్షులు రేణికుంట్ల రవీందర్, తోట పరమేశ్వర్, పునం ఆనంద్, అనిల్ పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, బీఆర్ఎస్ కౌన్సిలర్లు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సీఐని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో పం దిరి భూమన్న, సంజయ్, యోగేష్, శ్రీను, కొండ గణేష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నేరడిగొండ, ఆగస్టు 5 : రోడ్డుప్రమాదంలో జీజాబాయి (60) అనే మహిళ మృతి చెందారు. ఏఎస్సై మారుతి తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం దుప్పాతండాకు చెందిన జాదవ్ తుకారాం తన భార్య జీజాబాయితో కలిసి తన కూతురు ఇంటికి నేరడిగొండ మండలం దేవులానాయక్ తండాకు వచ్చేక్రమంలో దేవులానాయక్ తండా వద్ద బస్సుదిగింది. అనంతరం రోడ్డు దాటే క్రమంలో నిర్మల్ వైపునకు వెళ్తున్న లారీ అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి ఢీకొనడంతో జీజాబాయి మృతి చెందింది. కూతురు ఇంటికి చేరుకోక ముందే రోడ్డు ప్రమాదంలో మృత్యువు కబలించడంతో కూతురు రోదించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. కాగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై మారుతి తెలిపారు.

నేరడిగొండ తహసీల్దార్‌గా కలీం

నేరడిగొండ, ఆగస్టు 5 : మండల తహసీల్దార్‌గా ఎంఎ కలీమ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ సంతోష్‌రెడ్డి నిజామాబాద్ జిల్లా మెండోరకు బదిలీ అయ్యారు. ఆయనస్థానంలో నిజామాబాద్ నుంచి నేరడిగొండ తహసీల్దార్‌గా ఎంఎ కలీమ్ వచ్చారు. ఈ సందర్భంగా ఆయన బాధ్యతలు చేపట్టారు. అనంతరం కార్యాలయ ఉద్యో గులు, వివిధ పార్టీల నాయకులు ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాలు అంద జేశారు. అనంతరం తసహీల్దార్ కలీమ్ మాట్లాడుతూ రెవెన్యూ పరమైన సమస్యల పరి ష్కారానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. ఎవరికి ఇబ్బందులు కలగకుండా ఉద్యోగులు విధులు నిర్వర్తించాలని సూచించారు. మండల ప్రజలందరూ సహకరించాలని కోరారు.

రేషన్‌కార్డుల సమస్య పరిష్కారానికి కృషి : డిప్యూటీ తహసీల్దార్

నార్నూర్, ఆగస్టు 5 : మండల కేంద్రం చౌక ధర దుకాణంలో గత 6 నెలల క్రితం టెక్నికల్ ఇతర్రాత్ర కారణాల వలన 74కి పైగా డిలీట్ అయిన రేషన్‌కార్డు లబ్దిదారుల సమస్యను పరిష్కరిస్తానని డిప్యూటీతహసీల్దార్ అన్నారు. కార్యాలయ సిబ్బంది ద్వారా సమగ్ర దర్యాప్తు చేయించి వారు ఇచ్చిన రిపోర్టు మేరకు పై అధికారుల దృష్టికి తీసుకవెళ్లి కార్డు డిలీట్ అయిన వారికి రేషన్ బియ్యం అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యాలయంలో వారి వెంట అధికారులున్నారు.

కుప్టి బ్రిడ్జిపై లారీ బోల్తా : తప్పిన ప్రమాదం

నేరడిగొండ, ఆగస్టు5 : మండలంలోని కుప్టి బ్రిడ్జి వద్ద 44వ జాతీయ రహదారి పై సోమవారం లారీ బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ వైపు ఆలుగడ్డలోడ్‌తో వెళ్తున్న లారీ కుప్టిఘాట్ సమీపంలోని బ్రిడ్జి పక్కన గల రోడ్డు వద్ద బోల్తా పడింది.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

ఆదిలాబాద్‌అర్బన్, ఆగస్టు5 : శ్రావణమాసం సందర్భంగా జిల్లాలోని ఆలయాలలో భక్తుల రద్దీ నెలకొంది. శ్రావణమాసం తొలి సోమవారం కావడంతో శివాలయాలకు భక్తులు క్యూకట్టారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గంగపుత్ర ఆలయం, ఉమామహేశ్వర ఆలయంతో పాటు తదితర ఆలయాలలో తెల్లవారు జామున నుంచి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

జిల్లా బిరుద్‌గోండ్ తోటి సేవాసంఘం ఎన్నిక



బిరుద్‌గోండ్‌తోటి జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు

ఇచ్చోడ, ఆగస్టు 5 : ఆదిలాబాద్ జిల్లా బిరద్‌గోండ్ తోటి సేవాసంఘం ఎన్నికలను సోమవారం ఇచ్చోడ మండల కేంద్రంలోని ఆదివాసీ భవనంలో నూతనకమిటీని ఎన్నుకున్నట్లు నూతన జిల్లా అధ్యక్షుడు నైతం శేఖర్ పేర్కొన్నారు. కమిటీ ఉపాధ్యక్షుడిగా నైతం కిషన్, ప్రధాన కార్యదర్శిగా పెందూర్ జగన్నాథ్, గౌరవ అధ్యక్షుడిగా కాత్లే సుంగు, కార్యదర్శిగా ప్రవీణ్, మహిళా కార్యదర్శిగా పెందూర్ మీరాబాయి, సభ్యులుగా రేలరేల గాయకుడు చహకటి రవి, ఆదివాసి సకలకళా సంఘం డైరెక్టర్ కాత్లే శ్రీధర్, ఆయా గ్రామాల పటేళ్ల తదితరులు పాల్గొన్నారు.





బాధిత కుటుంబానికి పరామర్శ

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు 5 : ఆదిలాబాద్ రూరల్ మండలంలోని ఖండాల తండాకు చెందిన రాథోడ్ బాధూర్ సింగ్ భార్య రాథోడ్ దేవక్‌బాయి ఇటీవల మృతిచెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జోగు రామన్న సోమవారం వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ గంగ్రత్ రమేష్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు విజ్జగిరి నారాయణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, రాజు, మాజీ ఎంపీపీ సెవ్వ జగదీష్, రాజన్న, నాయకులు నవతే శ్రీనివాస్ ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణపై పున: పరిశీలించాలి

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు 5 : ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు పట్ల మాల సంక్షేమ సంఘం నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు తీర్పును పున:పరిశీలించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. అనంతరం జిల్లా అనదపు కలెక్టర్ శ్యామలా దేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పాశం రాఘవేంద్ర, రవి, మేకల మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు 5 : శిశువు జన్మించిన గంటలోపు తల్లిపాలు ఇచ్చినట్లయితే ప్రసవానంతరం తలెత్తే ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని ఆదిలాబాద్ రిమ్స్ డైరెక్టర్ రాథోడ్‌జైసింగ్ పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం రిమ్స్ కంగారు మదర్‌కేర్ యూనిట్‌లో తల్లిపాల ఆవశ్య తపై బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వైద్యవిద్యార్థులు తల్లిపాల ప్రయో జనాలపై అవగాహన కల్పిస్తూ నాటిక ప్రదర్శన నిర్వహిం చారు. అనంతరం బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిల్లల వైద్యనిపుణులు తిరుమల్ రెడ్డి, హేమలత పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు 5 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన రోడ్డుప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందారు. తిర్పెల్లి కాలనీకి చెందిన సంద విఠల్ అనే యువకుడు రైల్వే స్టేషన్ సమీపంలో పాత జాతీయ రహదారి దాటుతుండగా ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమా దంలో తీవ్రంగా గాయపడ్డ యువ కుడిని స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం రిమ్స్‌కి తరలించారు. అయితే చికిత్స పొందుతూ సోమ వారం పరిస్థితి విషమించి మృతి చెందారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయాల్లో శ్రావణ సందడి



భైంసాలోని శివాలయంలో భక్తుల పూజలు

భైంసా, ఆగస్టు 5: పట్టణంలోని ఆయా వార్డుల పరిధిలో గల ఆలయాల్లో శ్రావణ సందడి మొదలయ్యింది. శ్రావణ మాసంలో భాగంగా తొలి సోమవారం మహిళలు అధిక సంఖ్యలో ఆలయాలకు తరలివెళ్లి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రధానంగా శివాలయాలల్లో భక్తుల సందడి అధికంగా కనిపించింది . వేకువ జాము వేళలోనే మంగళ హారతులతో మహిళలు ఆలయాలకు వెళ్లి శివ లింగములకు వివిధ పత్రాలను సమర్పించి భక్తి శ్రద్ధలతో ప్రత్యేకపూజలు చేపట్టారు. ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేపడుతూ తమతమ మొక్కులు తీర్చుకున్నారు.

శివాలయాలకు పోటెత్తిన భక్తజనం

కుంటాల, ఆగస్టు, 5 : శ్రావణమాసం పురస్కరించుకొని మండలంలోని సూర్యపూర్ రాజరాజేశ్వర ఆలయం, ఓలా, కుంటాల శివాలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. శ్రావణమాసం సందర్భంగా ఉదయం నుండే ఆలయాలకు అధికసంఖ్యలో భక్తులు వచ్చి అభిషేకం, అర్చన, తదితర కార్యక్రమాలు నిర్వహించి శివునికి ప్రీతిపాత్రమైన నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

పరిసరాల పరిశుభ్రతను ప్రతీ ఒక్కరూ బాధ్యతగా భావించాలి

● స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ సత్యం



తెలంగాణ చౌక్‌లో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సత్యం

ఖానాపూర్, ఆగస్టు 5 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతీఒక్కరూ బాధ్యతగా భావించాలని ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ సత్యం పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం అనే కార్యక్రమాన్ని ఖానాపూర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యా లయం నుంచి తెలంగాణ చౌక్ వరకు ఆయా ప్రభుత్వ శాఖల సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వ హించారు. అనంతరం చైర్మన్ సత్యం మాట్లాడుతూ... పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ప్రతీఒక్కరూ మొక్కలు నాటడాన్ని సైతం బాధ్యతగా భావించి పరిసరాల పచ్చదనాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జన్నా రవుశంకర్, అమానుల్లాఖాన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ ఖలీల్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తదితరులున్నారు.

శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలే ఎంతో శ్రేయస్కరం

నర్సాపూర్(జి), ఆగస్టు 5 : నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని స్త్రీ శిశుసంక్షేమశాఖ సూపర్‌వైజర్ లక్ష్మీ విశారద పేర్కొన్నారు. సోమవారం తల్లి పాల వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రం లోని అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని చిన్నారులకు అన్నప్రాసన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తల్లిపాలలో వివిధ రకాల పోషకాలు ఉంటాయని, అవి శిశువు పెరుగుదలకు ఉపకరిస్తాయని, అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటుందన్నారు. ప్రతి మహిళ తమ శిశువులకు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి వీణారెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు గంగామణి, గంగవ్వ, ప్రేమల ఏఎన్‌యం సక్కుబాయి, పలు గ్రామాలకు చెందిన అంగన్ వాడీ టీచర్లు, ఆయాలు, చిన్నారుల తల్లి దండ్రులు. బాలింతలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

నాస్ పరీక్షకు విద్యార్థులను సంసిద్ధం చేయాలి

దిలావర్‌పూర్, ఆగస్టు 5 : త్వరలో దేశవ్యాప్తంగా జరగనున్న నేషనల్ అసెస్మెంట్ సర్వే పరీక్షకు విద్యార్థులందరినీ సంసిద్ధులను చేయాలని దిలావర్‌పూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సదానందం సోమవారం అన్నారు.

హిందూ ఉత్సవ కమిటీ ఎన్నిక



ముథోల్, ఆగస్టు 5 : మండల కేంద్రమైన ముథోల్‌లో సోమవారం హిందూవాహిని ఆధ్వర్యంలో హిందూ ఉత్సవ కమిటీ కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రోళ్ల రమేష్, గౌరవ అధ్యక్షులుగా ధర్మపురి సుదర్శన్, ప్రధాన కార్యదర్శిగా పోతన్న యాదవ్, ఉపాధ్యక్షులుగా తాటివార్ రమేష్, కోరిపోతన్న, ఈ సందర్భంగా కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు.

అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి



భైంసా రూరల్, ఆగస్టు 5 : మండలంలోని ఆయా శాఖల అధికారులు కలిసికట్టుగా సమన్వయంతో పని చేయాలనిఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ సూచించారు. భైంసా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి అన్ని శాఖల అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ... సూచించారు. విద్య, వైద్యం, ఇరిగేషన్, డ్రైనేజీ, విద్యుత్, సాగునీరు, త్రాగునీరు సమస్యలు ఉన్నచోట త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో సుధాకర్, ఎంఈవో సుభాష్, ఎంపీవో మోజాం హుస్సేన్, పశు వైద్యాధికారి విఠల్ రెడ్డి, అధికారులు, రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార సంస్థల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

● భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్



భైంసా, ఆగస్టు 05 ; పట్టణ పరిధిలోని వ్యాపారస్తులు తమ దుకాణాలకు తప్పనిసరిగా సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ సూచించారు. సోమవారం టౌన్ సీఐ రాజారెడ్డితో కలిసి పట్టణ పరిధిలో పర్యటించి వ్యాపారస్తులతో మాట్లాడారు. తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్టు ప్రకారం వ్యాపారస్తులు తమ దుకాణాల్లో విధిగా సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలంటూ నోటీసులు అందజేశారు. సంబంధిత నోటీసు అందిన రోజు నుండి వ్యాపారస్తులు తమ సంస్థల్లో 15 రోజుల్లో లోపు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోకపోతే రూ. 5వేల జరిమానా, నెల లోపు ఏర్పాటు చేయకపోతే రూ. 10వేల జరిమానాగా విధించబడుతుందని వివరించారు. కాలయాపనకు తావు లేకుండా ప్రతి వ్యాపారస్తుడు తమ తమ వ్యాపార సంస్థల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏఎస్పీ అవినాష్ కుమార్, టౌన్ సీఐ రాజారెడ్డిలు పట్టణ పరిధిలో విస్తృత పర్యటనలు చేపట్టి దుకాణాలను పరిశీలిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటు కోసం నోటీసులు అందజేశారు.





వాణిజ్యపంటగా.. వెదురు

National Bamboo Mission

KSBC

- కేరళ తరహా మిషన్ బంబూ
- టేకు కలపకు ఇక ప్రత్యామ్నాయంగా
- మొక్కల పెంపకం కోసం ప్రత్యేక ఫామ్‌లు
- జిల్లాలో ఇరవై ఎకరాల్లో మోడల్ ఫామ్
- ప్రత్యామ్నాయ పంటగా రైతులకు అవగాహన
- హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ అధ్వర్యంలో కార్యాచరణ

నిర్మల్, ఆగస్టు (ఆంధ్రజ్యోతి) : కేరళ రాష్ట్రంలో సక్సెస్ అయిన మిషన్ బంబూ తరహాలో రాష్ట్రంలో కూడా వెదురుసాగును మరింతగా పెంచేందుకే కాకుండా రైతులకు అవగాహన కల్పించేందుకు హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ యాక్షన్‌ప్లాన్ చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లాలోని ముథోల్‌లో మాడల్ బంబూ ఫామ్‌ను ఏర్పాటు చేశారు. ఇరవై ఎకరాల్లోని ఈ ఫామ్‌లో 4 రకాల వెదురు మొక్కలను పెంచుతున్నారు. 2019లో ఏర్పాటు చేసిన ఈ ఫామ్ హౌస్‌లో వెదురు మొక్కలను రైతులకు పంపిణీ చేసేందుకు పెంచుతున్నారు. వెదురును టేకు కలపకు ప్రత్యామ్నాయంగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. టేకుకలపకు ప్రత్యామ్నాయంగా వెదురును సాగుచేసే విధంగా రైతులకు అవగాహన కల్పించనున్నారు. ప్రస్తుతం అటవీ ప్రాంతాల్లో పెరుగుతున్న వెదురును ఇక నుంచి పంట చేలల్లో సాగుచేసే విధంగా హార్టికల్చర్ శాఖ కార్యాచరణ చేపట్టింది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో బంబూకు భారీగానే డిమాండ్ ఉండడంతో ఎకరానికి 20 నుంచి 25 వేల రూపాయలు ఖర్చు కానున్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే పంటచేతికి వచ్చిన తర్వాత ఎక రానికి ఈ 50 వేల రూపాయలకు పైగా ఆదాయం సమకూరే అవకాశం ఉంటుందని అధికారులు వివరిస్తున్నారు. వెదురు చెట్టు 50 ఏళ్ల వరకు సజీవంగా ఉంటుందని ఈ పంట సాగు చేస్తే రైతులకు మంచి లాభాలు వస్తాయంటున్నారు. చీడపీడల సమస్య ఉండదని కేవలం అగ్ని నుంచి మాత్రమే వీటిని రక్షించుకోవాల్సిన అవసరం ఉంటుందని పేర్కొన్నారు. దేశంలోనే కాకుండా విదేశాల్లో సైతం వెదురుకు ఎక్కువగా డిమాండ్ ఉండడంతో ఈ పంటను ఎగుమతి చేసే అవకాశాలు కూడా ఉంటాయం టున్నారు.



కేరళ రాష్ట్ర బాంబూ కార్పొరేషన్ అధ్వర్యంలో తయారు చేసిన వెదురుబియ్యం

ప్రత్యామ్నాయంపై హార్టికల్చర్ నజర్..

ఉద్యానవనశాఖ ప్రత్యామ్నాయ పంటలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తోంది. ఇప్పటి వరకు ఆ శాఖ పరిధిలో సాగవుతున్న పంటలతో పాటు కొత్త పంటలను సాగుచేయడం లక్ష్యంగా పెట్టుకుంటోంది. దీనికి అనుగుణంగా ఆ శాఖ ప్రణాళికలు సైతం రూపొందించింది. రైతులకు విస్తృతస్థాయిలో ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడం అలాగే నిరంతర శిక్షణలు ఇవ్వడంతో పాటు ఫీల్డ్ ట్రిప్‌లు ఏర్పాటు చేయడం లాంటి చర్యలు చేపడుతోంది. ఉద్యానవన పంటలసాగుతో రైతులకు అధికలాభాలు సమకూర్చడమే హార్టికల్చర్ శాఖ తమ ధ్యేయంగా పెట్టుకుంది. ముఖ్యంగా ఉద్యానవన పంటలకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, ఇతర రకాల ప్రయోజనాలపై కూడా విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఇందులో భాగంగానే వెదురు పంటను ప్రోత్సహించడం, దీంతో పాటు ఆయిల్ ఫాం లాంటి పంటలను సైతం ఎక్కువ విస్తీర్ణంలో రైతులు సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవడం లాంటి కార్యచరణను అమలు చేస్తున్నారు.

ఇరవై ఎకరాల్లో ముథోల్‌లో మోడల్ ఫామ్

జిల్లాలోని ముథోల్‌లో వెదురు మోడల్‌ఫామ్‌ను 20 ఎకరాల్లో ఏర్పాటు చేశారు. ఇక్కడ నాలుగు రకాల వెదురు మొక్కలను పెంచుతున్నారు. 12 వేల ఎకరాలలో బాంబుజా తుల్డా రకం, 1600 ఎకరాలలో బాంబుజా బాల్కోవా, 300ల ఎకరాలలో డెండ్రో కళామస్ లాటరీ ఫోరస్ రకం, మరో 300ల ఎకరాలలో డెండ్రో కళామస్ బ్రాండ్సి రకం వెదురు మొక్కలను ఇక్కడి ఫామ్ హౌస్‌లో పెంచుతున్నారు. 2019 నుండి ఇక్కడి ఫామ్ హౌస్‌లో ఈ మొక్కల పెంపకం సాగుతోంది. ఈ ఫామ్‌హౌస్ నుంచి జిల్లా వ్యాప్తంగా రైతులకు వెదురు మొక్కలను పంపిణీ చేయనున్నారు.

పెరగనున్న ఉపాధి అవకాశాలు

నేషనల్ బాంబూ మిషన్ కింద దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఏర్పాటయిన కార్పొరేషన్‌లు, సంస్థలు వెదురు ఉత్పత్తికి తోడ్పాటును అందిస్తున్నాయి. కేరళ, అగర్తలా, త్రిపురలలో వెదురు బియ్యాన్ని కూడా మార్కెట్ చేస్తున్నారు. అగర్‌బత్తీల తయారీలో కూడా వెదురును విరివిగా ఉపయోగిస్తున్నారు. గృహనిర్మాణ రంగంలో.. వివిధ ఉపకరణాల తయారీకి వెదురును వాడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో వెదురుతో తయారు ఉపకరణాలు తయారు చేసే ఒక కులం ఉంది. వారు ఇన్నిరోజులు వెదురు లభించకపోవడంతో ఇతర వృత్తులకు వెళ్లారు. వెదురు లభిస్తే మిగిన వారికైనా ఉపాధి లభిస్తుంది. ఇలా వెదురుకు బహుళ ప్రయోజనాలున్నాయి.

రైతులకు అవగాహన కల్పిస్తున్నాం

వెదురు పెంపకంపై రైతులకు మండలాల వారీగా అవగాహన కల్పిస్తున్నాం. ప్రస్తుతం ముథోల్ ఫామ్‌లో రైతుల కోసం వెదురు మొక్కలు అందుబాటులో ఉన్నాయి. తక్కువ ఖర్చుతో సాగయ్యే వెదురు ద్వారా రైతులకు మంచి లాభాలు వస్తాయి. 2019 నుండి ఇక్కడి ఫామ్‌లో నాలుగు రకాల వెదురు మొక్కలను పెంచుతున్నాం. ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా వెదురుకు కూడా ప్రాధాన్యతనివ్వాలని రైతులకు వివరిస్తున్నాం. సాగు మెళకువలతో పాటు మార్కెటింగ్, వివిధ రకాల ఉత్పత్తుల తయారీ లాంటి అంశాలపై రైతులకు శిక్షణలు కూడా అందిస్తాం.

- ఆలియా ఫాతియా, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్, నిర్మల్

భక్తులతో కిటకిటలాడిన కదిలే పాపహరేశ్వర స్వామి దేవాలయం


కదిలి పాపహరేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులు

దిలావర్‌పూర్, ఆగస్టు 5 : శ్రావణమాసం మొదటి సోమవారం కదిలి శ్రీ పాపహరేశ్వరస్వామి దేవాలయం భారీగా తరలి వచ్చిన భక్తులతో కిటకిటలాడింది. గోముఖ గుండంలో పవిత్రస్నానం ఆచరించిన భక్తులు స్వామి దర్శనం కోసం బారులు తీరారు. పాపహరేశ్వరస్వామికి అభిషేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి చెంతనే కొలువైన మాతాన్నపూర్ణేశ్వరి దేవిని దర్శించుకున్నారు. మహిళా భక్తులు కుంకుమార్చన పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. 18 వృక్షాలతో కూడిన మహావటవృక్షం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. భారీగా తరలి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ వెంకట్‌రావు, మాజీ ఛైర్మన్‌లు సంబాజీరావు, భుజంగ్‌రావు, దేవస్థానం పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

జరశంకర్ ఆలయంలో ప్రత్యేకపూజలు


ఆలయంలో ప్రత్యేకపూజలు చేస్తున్న భక్తులు

ముథోల్, ఆగస్టు 5 : నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లోని అతి పురాతన ఆలయమైన జరశంకర్ శివాలయంలో సోమవారం శ్రావణమాసం ఆరంభాన్ని పురస్కరించుకొని భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీడీసీ ఆధ్వర్యంలో ఈ ఆలయంలో ఉదయం వేళల్లో ప్రత్యేకపూజలు నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా ముథోల్‌లోని బొగుడ వాడకట్టు మున్నూరు కాపు సంఘం తరపున పూజలు చేసి భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముథోల్ నియోజకవర్గం మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు రోళ్ల రమేష్, రోళ్ల బాలాజీ, ధర్మన్న, లక్ష్మణ్, భూమన్న సంఘం సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో అన్నదానం




నిర్మల్ అర్బన్, ఆగస్టు 5 : పట్టణ శివారులోని గండిరామన్న క్షేత్రంలో కొలువు దీరిన సాయిబాబా ఆలయంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణానికి చెందిన ఉప్పుల నందు తన పుట్టిన రోజును పురస్కరించకుని భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సాయిదీక్షసేవా సమితి అధ్యక్షుడు లక్కడి జగన్మోహన్‌రెడ్డి, సభ్యులు కోలశంకర్, మహేందర్ యాదవ్, కొప్పుల లక్ష్మణ్, శ్రీనివాస్, రాజేష్, అనంతుల లక్ష్మణ్ పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టండి


దరఖాస్తులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

నిర్మల్ కల్చరల్, ఆగస్టు 5 : ప్రజావాణిలో వచ్చే దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ కిషోర్‌కుమార్ ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి హాజరైన అధికారులకు సూచనలు చేశారు. వివిధ శాఖలకు చెందిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలన్నారు. డీఆర్‌వో భుజంగరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.


భైంసా మున్సిపల్ కమీషనర్‌గా రాజేష్‌కుమార్ బాధ్యతల స్వీకరణ


బాధ్యతలు స్వీకరిస్తున్న బి.రాజేష్‌కుమార్

భైంసా, ఆగస్టు 5 : ఇక్కడి మున్సిపల్ కమిషనర్‌గా బి.రాజేష్‌కుమార్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న బి.రాజేష్‌కుమార్ ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా భైంసా మున్సిపల్ కమీషనర్‌గా బదిలీ అయి వచ్చారు. ఇది వరకు భైంసా మున్సిపల్ కమిషనర్‌గానున్న వెంకటేశ్వర్లు రెండు నెలల క్రితం లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. దీంతో ఇక్కడి మున్సిపల్ డీఈ సుదర్శన్‌రెడ్డి రెండు నెలలుగా ఇన్‌చార్జీ కమీషనర్‌గా అధనపు బాధ్యతలు నిర్వర్తించారు. కాగా కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన బి.రాజేష్ కుమార్‌కు మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జాబీర్ అహ్మద్, కోఆప్షన్ సభ్యుడు ఇంత్యాజ్ హుల్‌హక్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది స్వాగతం పలికి పూల మొక్కను అందించి ఘనంగా సన్మానించారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌తో బాధిత కుటుంబాలకు తోడ్పాటు

- ముథోల్ ఎమ్మెల్యే పవార్ రాంరావ్ పాటిల్



భైంసా, ఆగస్టు 5 : వివిధ ఆరోగ్య సమస్యలతో ప్రైవేట్, కార్పోరేట్ ఆసుపత్రులలో చికిత్సలు పొందిన బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తోడ్పాటుగా నిలుస్తామని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రాంరావ్ పాటిల్ వెల్లడించారు. సోమవారం భైంసాలోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయంచుకవచ్చిన ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాటిల్ మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలకు సంబంధించి వైద్యసేవలు పొందే విషయంలో ఎవరు కూడా ఆర్థికపరమైన ఇబ్బందుల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సంబంధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందింపచేసి బాసటగా నిలుస్తామని తెలిపారు. ప్రైవేట్, కార్పోరేట్ ఆసుపత్రులలో చికిత్స పొందిన బాధిత కుటుంబీకులు తాము అక్కడ చెల్లించిన బిల్లులు, అవసరమైన ఇతర ధృవీకరణ పత్రాలతో సంప్రదిస్తే సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా ఆర్థికపరంగా ఆదుకుంటామని వివరించారు. ఈ సందర్భంగా భైంసా పట్టణ పరిధిలోని 45 మందికి, మండల పరిధిలోని 33 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే రామరావ్ పాటిల్ పంపిణీ చేశారు. ఇందులో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగర్ నారాయణరెడ్డి, భైంసా పట్టణ బీజేపీ అధ్యక్షులు ఎనుపోతుల మల్లేశ్వర్, మిర్జాపూర్ పీఏసీఎస్ డైరెక్టర్ వడ్నపు శ్రీనివాస్, భైంసా మున్సిపల్ మాజీ ఛైర్మెన్ బి.గంగాధర్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రాజేష్ బాబు, మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు.

విరివిగా మొక్కలు నాటాలి.. పరిసరాల పరిశుభ్రత పాటించాలి : కలెక్టర్



న్యాలోలంలో మాట్లాడుతున్న కలెక్టర్ అభిలాష అభినవ్

దిలావర్‌పూర్, ఆగస్టు 5 : పరిసరాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మండలంలోని న్యాలోలంలో సోమవారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడం, మొక్కలు నాటి సంరక్షించడం మంచి అలవాటన్నారు. ఈ అలవాటు వల్ల పర్యావరణానికి ఎలాంటి ముప్పు వాటిల్లదన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అనారోగ్యం మన దగ్గరకు రాదన్నారు. మన ఇంటి చుట్టూ పూలు, పండ్ల మొక్కలతో పాటు వేప, కానుగ లాంటి నీడనిచ్చే చెట్లను పెంచాలన్నారు.

స్టీల్ బ్యాంక్ ప్రారంభం

న్యాలోలం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన స్టీల్‌బ్యాంక్‌ను కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రారంభించారు. గ్రామస్తులు పేపర్‌ప్లేట్లను, ప్లాస్టిక్ ప్లేట్లను వాడి అనారోగ్యం బారిన పడకుండా స్టీల్‌బ్యాంక్‌ను ఉపయోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్లాస్టిక్ వల్ల మన ఆరోగ్యం దెబ్బతింటుందని, అలాగే పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందన్నారు. చిన్న చిన్న ఫంక్షన్‌లకు స్టీల్‌బ్యాంక్‌లో ఉన్న ప్లేట్లను, గ్లాసులు, గిన్నెలు ఇతరత్రా వస్తువులను నామమాత్రపు రుసుము చెల్లించి వాడుకోవాలన్నారు.

శ్రమదానం చేసిన కలెక్టర్..

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ర్యాలీ కొనసాగుతూ... గ్రామంలోని హనుమాన్ మందిరం దగ్గరకు వచ్చింది. అయితే మందిరం వైపు చూసిన కలెక్టర్‌కు ఆలయ ప్రాంగణంలో ఉన్న పిచ్చిమొక్కలపై ఆమె దృష్టి పడింది. వెంటనే స్పందించిన కలెక్టర్ ర్యాలీ నుంచి నేరుగా ఆలయ ప్రాంగణంలోకి వెళ్లి పిచ్చి మొక్కలను తొలగించడం మొదలుపెట్టారు. దీంతో ఖంగుతిన్న అధికారులు వెంటనే తేరుకుని వారు సైతం పిచ్చిమొక్కలు తొలగించారు.

సెగ్రిగేషన్ షెడ్డును పరిశీలన..

న్యాలోలం గ్రామశివారులో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్డును కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. తడి, పొడిచెత్తలతో తయారు చేస్తున్న కంపోస్ట్ ఎరువును, తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీవో గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శిని కలెక్టర్ అభినందించారు. అలాగే సెగ్రిగేషన్ షెడ్డుకు కొంత దూరంలో చెత్తను డంపు చేయడాన్ని గమనించిన కలెక్టర్ వెంటనే అందులోంచి ప్లాస్టిక్‌ను తొలగించి చెత్తను ఎరువు తయారీకి ఉపయోగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీపీవో శ్రీనివాస్, డీఎం హెచ్ వో డా.రాజేందర్, డిప్యూటీ డీఎం హెచ్‌వో డా. శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి రమేష్, ఎంపీడీవో అరుణ కుమారి, తహసీల్దార్ స్వాతి, ఏపీఎం సులోచనరెడ్డి, ఎంపీవో గోవర్ధన్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ప్రసన్నకుమారి, గ్రామస్థులు ఉన్నారు.

'కలెక్టరమ్మా.. మమ్మల్ని ఆదుకోండి'

న్యా లోలం గ్రామానికి చెందిన ఫరిదా, హైదర్ దంపతులు. వీరికి నలుగురు సంతానం కాగా వీరిలో పుట్టుకతోనే ముగ్గురు పిల్లలు అంగవైకల్యంతో పాటు మానసిక వైకల్యంతో బాధపడుతున్నారు. ఎదుగుదల లేదు, మాట్లాడలేరు, నడవలేరు. ఈ పిల్లల ఆరోగ్య చికిత్స కోసం ఆసుపత్రుల చుట్టూ తిరిగిన ఫలితం లేకుండా పోయింది. రెక్కాడితే గానీ డొక్కాడని దీన స్థితి. విసిగి వేసారి పోయారు. వయస్సు పెరుగుతున్న శారీరకంగా ఎదుగుదల లేదు. దీంతో కనీసం పెన్షన్ అయిన ఇప్పించాలని అధికారుల చుట్టూ తిరిగిన ఎవరు పట్టించుకోలేదు. ముగ్గురు పిల్లలను కష్టతరమవుతోందని కలెక్టర్ అభిలాష అభినవ్‌కు వివరించారు. కలెక్టర్ వెంటనే స్పందించారు. డీఎంహెచ్‌వో డా. రాజేందర్‌ను పిలిచారు. వెంటనే ముగ్గురు పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ వాహనం తెప్పించి ఆసుపత్రికి తీసుకెళ్లాలని, ఆ ఫోటో తీసి పంపాలని సూచించారు. నిర్మల్ నుంచి వాహనం తెప్పించి ఆ ముగ్గురు పిల్లలను ఆసుపత్రికి తీసుకువెళ్లారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

నిర్మల్ అర్బన్, ఆగస్టు 5 : స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం 'స్వచ్ఛదనం - పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని బాగులవాడ చౌరస్తా నుండి ద్యాగవాడ వరకు కాలనీ ప్రజలు, అధికారులు, సిబ్బందితో కలిసి నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... 'స్వచ్ఛదనం - పచ్చదనం' కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రతతో పాటు మొక్కలు నాటడం, నీటి సంరక్షణ తదితర అంశాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 5 నుంచి 9 వరకు నిర్వహించే రోజువారీ కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో నిర్వహించే డ్రై డే కార్యక్రమంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, రోడ్లపై వర్షంపు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను సైతం శుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం అందరి భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకల్యాణి, మున్సిపల్ ఛైర్మన్ గండ్రత్ ఈశ్వర్, మున్సిపల్ కమిషనర్ రాజు, తహసీల్దార్ రాజు, మెప్మా పీడీ సుభాష్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అలేఖ్య హత్య కేసులో దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేయడం అభినందనీయం

దర్యాప్తు అధికారులు ఖానాపూర్ సీఐ, ఎస్సైలను అభినందించిన జిల్లా ఎస్పీ జానకీ షర్మిల

ఖానాపూర్, ఆగస్టు 5 : రాష్ట్రంలోనే సంచలనం రేకెత్తించిన అలేఖ్య హత్య కేసులో దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయడం అభినందనీయమని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. ఈ మేరకు సోమవారం దర్యాప్తు అధికారులను ఎస్పీ అభినందిస్తూ ఎస్పీ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా సోమవారం అలేఖ్య హత్య కేసు తాలూకు కోర్టులో ట్రయల్ ప్రారంభమైందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఖానాపూర్ పట్టణంలోని శివాజీ నగర్ కాలనీలో అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన అలేఖ్య అనే యువతిని అదే కాలనీకి చెందిన జుకింది శ్రీకాంత్ అనే వ్యక్తి ఈ ఏడాది ఫిబ్రవరిలో కొబ్బరి బోండాలు నరికే కత్తితో అతి దారుణంగా నరికి చంపాడని పేర్కొన్నారు. అలేఖ్యపై శ్రీకాంత్ దాడి చేస్తుండగా అడ్డుగా వెళ్లిన ఆమె వదిన జయశీలపై సైతం దాడి చేసి ఆమెను తీవ్రంగా గాయపరిచాడన్నారు.

రాష్ట్రంలోనే సంచలనం సృష్టించిన ఈ హత్య కేసును ఛాలెంజ్‌గా తీసుకొని ప్రతిరోజు ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు. జ్యుడీషియరీ సహకారంతో కేసు తాలూకు చార్జ్ షీట్‌ను నిందితులకు కఠిన శిక్ష పడే విధంగా అన్ని కోణాల్లో విచారించి కేసుకు కావలసిన అన్ని సాక్షాదారాలను కోర్టులో ప్రవేశపెట్టామన్నారు. కేసు దర్యాప్తు వేగవంతం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక టీంను ఆమె అభినందించారు. డీఎస్పీ గంగారెడ్డి, సూచనలతో ఖానాపూర్ సీఐ సైదారావు సోమవారం సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. ఈ కేసు దర్యాప్తులో చురుకుగా పని చేసిన సీఐ సైదారావు, ఖానాపూర్ ఎస్సై లింబాద్రితో పాటు స్టేషన్ సిబ్బందిని ఆమె అభినందించారు.

సంక్షిప్త సమాచారం

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- కలెక్టరేట్ ఎదుట ధర్నాలో సీపీఐ(ఎం) డిమాండ్


ధర్నా చేస్తున్న సీపీఐ ఎం నాయకులు

నిర్మల్ కల్చరల్, ఆగస్టు 5 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీపీఐఎం డిమాండ్ చేసింది. సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు డి. నూతన్‌కుమార్ మాట్లాడుతూ... ఇళ్లు లేని పేదవారిని గుర్తించి స్థలాలు ఇచ్చి నిర్మాణాలు చేపట్టాలన్నారు. రేషన్‌కార్డులు ఇవ్వాలని, 4 వేల పెన్షన్, ఉచిత విద్యుత్, అమలు చేయాలని కోరారు. డి. తిరుపతి, తొడసం శంభు, గంగామణి, బి.సుజాత, లలిత, రామలక్ష్మణ్, రాజేందర్, సురేఖ, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థి ఎంపిక

నిర్మల్ కల్చరల్, ఆగస్టు 5 : నిర్మల్‌లోని భాష్యం హైస్కూల్ విద్యార్థి రాంచరణ్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడు. డిగ్రీ కళాశాల మైదానంలో సోమవారం జరిగిన పోటీల్లో 100 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని విజయం సాధించాడు. ఈ నెల 7న జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాడని ప్రిన్సిపాల్ ప్రశాంత్ తెలిపారు. పాఠశాల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, డైరెక్టర్ ప్రియ కపిల్, పీఈటీ హన్మండ్లు అభినందించారు.

దిలావర్‌పూర్, ఆగస్టు 5 : రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు దిలావర్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎంపిక పోటీల్లో 9వ తరగతి చదువుతున్న మణితేజ, 8వ తరగతి చదువుతున్న నవనీత 40 మీటర్ల పరుగుపందెంలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. హైదరాబాద్‌లో ఈ నెల 8వ తేదీ నుంచి జరగనున్న అథ్లెటిక్ పోటీల్లో వీరిద్దరూ పాల్గొననున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సదానందం, ఫిజికల్ డైరెక్టర్ అంబాజీలు తెలిపారు.

మొక్కలు నాటిన గ్రామీణ సీఐ

నర్సాపూర్(జి), ఆగస్టు 5 : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గ్రామీణ సీఐ రామకృష్ణ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి కేసుల పురోగతులను ఎస్సై మునిగెల హన్మాండ్లును అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీసుస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.

కారేగాం యువకుడికి ఏఈఈ ఉద్యోగం

ముథోల్, ఆగస్టు 5 : మండలంలోని కారేగాం గ్రామానికి చెందిన ప్రశాంత్‌కుమార్ ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఫలితాల్లో ప్రశాంత్ కుమార్‌కు మిష